అమృతాంజనము

ఆంధ్రపత్రిక

ఆయుర్వేద మహాభృంగరాజ తైలము
వెంట్రుకలనురాలనీయదు తలబాధలనునివారించును

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 208 FOUNDER: BESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 31-10-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

భద్రాద్రివద్ద గోదావరిపై వంతెనకు రు 50 లక్షలు మంజూరు

హౌరా వంతెన నమూనాలో నిర్మాణం

ప్రత్యేక ఇంజనీరింగ్ సిబ్బంది ఏర్పాటు: రెండు సంవత్సరాలలో పని పూర్తి

హైదరాబాదు, అక్టోబరు 30: "గోదావరినదిపై భద్రాచలంవద్ద వంతెన నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 50 లక్షల రూపాయల ప్రణాళికను మంజూరుచేస్తూ ఉత్తర్వులు చేసింది. ఇందునిమిత్తం ఒక ఇంజనీరింగు మండలాన్నికూడా ఏర్పరచింది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేలోపల రెండు వర్షాలలో ఈ వంతెన నిర్మాణాన్ని పూర్తిచేయ సంకల్పించింది" అని ఆంధ్రప్రదేశ్ రహదారులశాఖమంత్రి శ్రీ మండుముల నరసింగరావు చెప్పారు.

నోబెల్ బహుమతి: రష్యా రచయిత నిరాకృతి

సోవియట్ సమాజం ధోరణే కారణమని వివరణ

స్టాక్‌హోమ్, అక్టోబరు 29 రష్యా రచయిత శ్రీ బోరిస్ పాస్టర్‌నక్, సాహిత్యంలో తనకు బహూకరించిన నోబెల్ బహుమానాన్ని నిరాకరించినట్లు యిక్కడ ప్రకటించారు.

రంజిత్‌సింగ్ ఖడ్గం

అమృతసర్ అక్టోబరు 30: గత శతాబ్దిలో పంజాబును పరిపాలించిన మహారాజా రంజిత్‌సింగ్‌కు చెందిన చరిత్రాత్మక ఖడ్గాన్ని నేడు ఇక్కడి సువర్ణాలయానికి బహూకరించడం జరిగింది. ఈ ఖడ్గం ఒక సిక్కు కుటుంబంలో వెంటూవచ్చింది వారు దీన్ని శిరోమణి గురుద్వార ప్రబంధక సంఘ అధ్యక్షుడైన మాస్టర్ తారాసింగ్‌కు ఇచ్చారు

అనకాపల్లిలో ...

శ్రీ గొబ్బూరు వెంకటానంద రాఘవరావు మృతి

ఏలూరు, అక్టోబరు 30 శ్రీ గొబ్బూరు వెంకటానంద రాఘవరావు ఈ నెల 26 తేదీన ఏలూరులో స్వర్గస్థులైనారని తెలుపటానికి చింతిస్తున్నాం. శ్రీ రాఘవరావు భారతిలో అనేక సంవత్సరాలు "నక్షత్ర మండలం" అనే శీర్షికతో వ్రాసి వున్నారు.

టాటానగర్ ఫౌండ్రీ మూసివేత

ఇనుముఖనిజం కొరత

జంషెడ్‌పూర్, అక్టోబరు 29: ఇనుముఖనిజం కొరత ఏర్పడిన కారణంచేత దాదాపు 1,200 మంది కార్మికులు ...

అణ్వాస్త్ర పరీక్షల సమస్యపై రాజీ కుదిరే అవకాశం లేదు

పాశ్చాత్యుల ధోరణి ఫలితం: భారత కృషి నిష్ఫలమయ్యే సూచన

న్యూయార్కు, అక్టోబరు 29. నిరాయుధీకరణము, అణ్వాస్త్రపరీక్షల నిలుపుదల మొదలైన సమస్యలనుగూర్చి అటు రష్యాకు, ఇటు బ్రిటన్, అమెరికాలకుగూడా సమ్మతంగా ఉండే పద్ధతిని ఒక తీర్మానాన్ని తయారుచెయ్యాలని భారత దేశం చేస్తున్న ప్రయత్నాలు సాగివచ్చేఎత్తు కన్పించడం లేదు

అక్టోబరు 31 లోగా అన్ని పరీక్షలు

రాజ్యసభకు సాదిక్ అలీ ఎన్నిక

తెలంగాణాలో చిన్న నీటి వనర్లు

మరో రు 20 లక్షలు మంజూరు

హైదరాబాదు, అక్టోబరు 30: తెలంగాణా ప్రాంతంలో చిన్ననీటి వనరుల నిర్మాణమునకు మరో 20 లక్షల రూపాయలు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు నీటి పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు చెప్పారు

వస్త్రోత్పత్తిని తగ్గిస్తే ధరలు యింకా పెరుగుతవి

మిల్లుల సమాఖ్య స్పష్టీకరణ

బొంబాయి, అక్టోబరు 29. 'వస్త్రపరిశ్రమలో ఏర్పడ్డ ప్రతిష్టంభనను తొలగించటానికి మిల్లుల ఉత్పత్తిని తగ్గించాలి' అనే సూచనను, భారత జవుళిమిల్లుల సమాఖ్య నిరాకరించింది

'ఏవిధంగానైనా, ఈ ఉత్పత్తిని తగ్గిస్తే, ఉత్పత్తిఖర్చు ఇంకా పెరగడం ఖాయం' అని యీ సమాఖ్య సంఘం నేడిక్కడ సమావేశమై స్పష్టంచేసింది

పార్వతీపురమునకు నీటిసరఫరా

ప్రభుత్వంచే రు. 9 లక్షల మంజూరు

సేలం జిల్లాలో మత సంఘర్షణ

ఒకరి మరణం: 22 మందికి గాయాలు

'బహుమతి స్వీకరిస్తాము' రష్యా శాస్త్రజ్ఞుల వెల్లడి

రష్యా అణ్వస్త్ర పరీక్షలు: జాన్ మెక్‌కోన్ విమర్శ

కేరళలో కార్మికుల సమ్మె

తాత్కాలిక విరమణ

జోర్డాన్ నుంచి బ్రిటిష్ దళాల ఉపసంహరణ సమాప్తి

అమ్మాన్, అక్టోబరు 29 జోర్డాన్‌లోని బ్రిటిష్ గాలి గుమ్మటం దళాలను తీసుకొని, ఆఖరు విమానం నేటి మధ్యాహ్నం యిక్కడినుంచి బయలుదేరి వెళ్లింది ఇంతటితో జోర్డాన్‌లోని బ్రిటిష్ గాలిగుమ్మటం దళాల ఉపసంహరణ పూర్తిఅయింది

కేమరోనియన్ రెజిమెంటుకు చెందిన కొద్దిమంది సైనికులుమాత్రం యింకా యిక్కడ ఉన్నారు. వీరుగూడా రేపు ...



హైదరాబాదు ...

బస్తర్‌లో ముడి ఇనుము తీయటానికి పథకం

మధ్యప్రదేశ్ ప్రభుత్వ పరిశీలన: విశాఖపట్నానికి రైలుమార్గం

భోపాల్, అక్టోబరు 29: బస్తర్ జిల్లాలోని బల్లిందల ప్రాంతంలో ముడిఇనుము తీయటానికి జపాన్‌కు చెందిన ఒక వ్యాపారసంస్థ ఒక పథకం తయారుచేసి మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి అందచేసిందనీ, ఆ పథకం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో వున్నదనీ తెలిసింది.

మద్రాసు-ప్లాజాలో
ఆదివారం 2-11-58 ఉ॥ 10 గం.
చక్రపాణి (తెలుగు)
నాగేశ్వరరావు, భానుమతి, సి.ఎస్.ఆర్ నటించినది.

కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్
అమరావతిరోడ్-గుంటూరు
(ఆంధ్ర ప్రదేశ్)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములచే B E or B Sc (Eng) డిగ్రీలకు సమానముగ [illegible] A.M.I.E పరీక్షలకు అనుభవము గొప్ప విద్యార్థులు కలిగిన ఇంజనీరు, ప్రొఫెసర్లు, లెక్చరర్లుచే Inter, B.A; B. Sc విద్యార్థులకు మూడు సంవత్సరముల కోర్సు (Intermediate Part III M P C Pass అయి వుండాలి) [illegible] నాలుగు సంవత్సరముల కోర్సులు [illegible] 6-11-58నుండి ప్రారంభం. ప్రాస్పెక్టసు, అడ్మిషను ఫారాలకు ఒక రూపాయి మనిఆర్డరు పంపవలెను.

కాతినేని సూర్యనారాయణరావు,
C E; A M I.E(IND) ప్రిన్సిపాల్

ప్రకటన

[illegible]

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు

[illegible]

తరచుగా
మూత్రవిసర్జన

[illegible]

వీనస్ రీసెర్చ్ లేబరేటరీ, (A. P.)
పో. బా. నెం. 587, కలకత్తా.

బెజవాడ - గూడూరు జంట రైలుమార్గం

కడవకుదురు వేటపాలెం మధ్య పూర్తి

ఒంగోలు, అక్టోబరు 27: కడవకుదురు, వేటపాలెం స్టేషన్ల మధ్య [illegible] మైళ్ళదూరం జంట రైలు మార్గం నిర్మించడం పూర్తయింది. బహుశః వచ్చే సోమవారం ఈమార్గంపై రాకపోకలు ప్రారంభం కావచ్చునని తెలుస్తోంది.

వేటపాలెం దగ్గరగా [illegible] రంలో వంతెన నిర్మించారు, [illegible] జంట రైలు మార్గంలో కట్టడం ఇదే ప్రథమం.

ఈ విధముగా [illegible] 18 మైళ్ళ నిడివిని జంటమార్గం పూర్తి అయింది. [illegible] మధ్య నవంబరునుంచి ఈ మార్గంపై రాకపోకలు మొదలవుతాయి.

ఒంగోలు అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ [illegible] ఆధ్వర్యంలో ఈ జంటమార్గం నిర్మాణం జరుగుతోంది.

[illegible] జంటమార్గం నిర్మాణం 1959 లో ప్రారంభం కావచ్చు. [illegible]

ప్రభుత్వ ఖద్దరు విక్రయశాలలు

మద్రాస్, అక్టోబరు 30: నగరంలోని మద్రాస్ ప్రభుత్వ విక్రయశాలలు [illegible]

చిత్రరచన పోటీ

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

[illegible]

ప్రకటన

[illegible]

దక్షిణ భారత హిందీ ప్రచారసభ

ప్రవేశిక పరీక్షా ఫలితాలు

[illegible]

వెలనాటి అర్చక పరీక్షలు

[illegible]

నీరు సప్లయి చేయకుండా తీరువా వసూలు అన్యాయం

వరదల నష్టంపై శ్రీ గౌతులచ్చన్న ప్రకటన

[illegible], అక్టోబరు 29: "నీటి [illegible] ప్రభుత్వం నిరంతరం నీటి సరఫరా [illegible] శ్రీకాకుళం జిల్లా రైతులనుండి తీరువా వసూలు చేస్తోంది. [illegible] ప్రభుత్వం దర్యాప్తు తీసుకోవటం అవసరం" అని శ్రీ గౌతు లచ్చన్న ఒక ప్రకటన చేశారు.

ఇటీవల శ్రీకాకుళం జిల్లా [illegible] పర్యటించిన శ్రీ గౌతు లచ్చన్న [illegible]

[illegible]

సంకిలి వంతెన స్థితి

[illegible]

గోదావరి వరద బాధితులకు సహాయం

[illegible]

ఎనిమిదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

[illegible]

కబడి శిక్షణ శిబిరం

[illegible]

ముడి ఫిలిం దిగుమతులు

విరామ తీర్మానం నిరాకరణ

మద్రాస్, అక్టోబరు 29: ముడి ఫిలిం దిగుమతులపై విధించిన [illegible] శ్రీ [illegible] ప్రతిపాదించదలచిన విరామ తీర్మానమును ఇవ్వాళ మద్రాస్ శాసనసభలో సభాపతి [illegible] నిరాకరించారు. [illegible] శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

ఆకాశవాణి

శనివారం, నవంబరు 1

[illegible]

ఆకాశవాణి సంగీత సమ్మేళనం

రాష్ట్రపతిచే బహుమతుల ప్రదానం

[illegible]

మార్కెట్ ధరలు

హైదరాబాదు ధరలు

హైదరాబాదు, అక్టోబరు 30: ([illegible] మార్కెట్, హైదరాబాదు.)

సన్న బియ్యం:	65 00/78 00
దొడ్డు బియ్యం:	57.00/58 00
అక్కుళ్ళు బియ్యం:	60 00/62 00
19 నంబరు బియ్యం.	67.00/69 00
[illegible] బియ్యం:	68.00
[illegible] 12 బియ్యం:	64 00/65 00
[illegible] బియ్యం:	64.00/65.00
24 నంబరు బియ్యం:	67 00/69 00
ఎస్ [illegible] బియ్యం.	65 00/66 00
తెల్లజొన్నలు:	40 00/43.00
[illegible] జొన్నలు:	40 50
[illegible]:	55.00/64 00
కందులు:	70 00/74 00
ఎర్రకందులు-చిన్నవి:	65.00/68 00
పెసలు:	57 62/68 00
మినుములు:	49.37/58 25
శనగలు:	55.62/60 00
[illegible]:	45 00
[illegible]:	46 00/50 00
మిర్చి:	176 00/230.00
చింతపండు:	42.77
[illegible]:	12.00/24 00
గోధుములు:	80.00/85.00
కుసుములు:	46 00/49 00
[illegible]:	92.00/119.00
[illegible]:	90 00/95.00
[illegible]:	62 00/62.75
[illegible]:	40 00/41 00
[illegible] 12 [illegible]:	17.50
పెద్ద కందిపప్పు:	93 00/94 00
చిన్న కందిపప్పు:	89 00/90 00
మినప పప్పు:	68 00/78.00
పెసరపప్పు:	85 00/90.00
శనగపప్పు:	2.00/78.50
[illegible]:	72.00/85.00
[illegible]:	71 78
ధనియాలు:	45 00/60.00
[illegible]:	58 00/64.00

మద్రాసు మార్కెట్టు

వెండి బంగారం ధరలు

మద్రాసు, అక్టోబరు 30:

సవరను (చిల్లరధర)	రూ. 74 00
మేలు బంగారం (తులం)	112 62
[illegible] బంగారం	రూ. 111 12
వెండి [illegible](100తు.)	191 50
వెండి చిల్లరధర (తులం)	1-97

వేరుసెనగనూనె

(500 [illegible])

[illegible] 8% [illegible]
[illegible] రూ 860

వేరుసెనగపప్పు

(581 [illegible] 1-0)
[illegible]
రూ. 192.00

[illegible]

[illegible]

తాడికొండ ఆలయంలో దొంగతనం

[illegible]

కొల్లేటికి వరద

వేలాది ఎకరాల్లో పంటలు సర్వనాశనం

ఆకివీడు, అక్టోబరు 29: ఇప్పటికి 20 రోజులుగా కురుస్తున్న కుంభవృష్టివల్ల కొల్లేరుకు ఉధృతంగా వరదలు వచ్చాయి. వేలాది యెకరాల వరిచేలు నీటిలో మునిగి ఉన్నాయి. అక్కడక్కడ చేలన్నీ పొట్టలు కుళ్ళిపోయినందువల్లా, బనంగిచేలు ఎటూ తయారుకానందువల్లా రైతుకు పంటలో ఒక్క గింజకూడా దక్కుతుందనే ఆశ అంతరించింది.

కొల్లేటి వరదవల్ల కలిగిన నష్టాన్ని వివరిస్తూ ఆకివీడు పంచాయతీ సభ్యుడు, రైతు కాంగ్రెసు నాయకుడు శ్రీ మోటి పల్లి నారాయణరాజు ఒక ప్రకటన చేశారు. దానిలో ఇలా ఉంది: "అధిక వర్షాలంగా కొల్లేరుకు ఈ పీడుబట్టిన వరదలో ఆ ప్రాంతంలో పాలకొల్లు గ్రామాలన్నీ జలమయమయ్యాయి. ఉప్పుటేరు వెడల్పు చేసినందువల్ల వరద నీరు తొందరగా పోతున్నప్పటికీ, పైనుంచి వచ్చే నీరు ఎక్కువగా ఉంటున్నందున 15 రోజులుగా పంటచేలన్నీ నీటిలో మునిగి ఉన్నాయి. సంగోయ కొల్లం పొంగి, చినకొండవరం సమీపంలో ఎనిమిదివేల ఎకరాల చేలలో గజం ఎత్తున నీరు చేరింది."

"ప్రతి సంవత్సరం ఈ దుంపలు పెరుగుదలతో వరదలువచ్చి పైరులు మొదటిలో మునిగిపోయేవి. ఈ సంవత్సరం బనంగిపంట కాపుకొచ్చాకటే చేతికి వస్తుందనగా వరదలు వచ్చాయి. అక్కడక్కడ చేలు కూడా ఈ నీటి వలన పంటచేతికి వస్తుందని రైతులు అనుకున్నారు. ప్రభుత్వం పరిస్థితులను పరిశీలించి, వరద నివారణ చర్యలు వరింత తొందరగా చేయించాలని కోరుతున్నాను."

అభివృద్ధి కేంద్రం అధికారి పరిశీలన

కొల్లేటి వరదలవల్ల ఆకివీడు ప్రాంతంలో దెబ్బతిన్న వరిచేలను అభివృద్ధి కేంద్రం అధికారి శ్రీ కె. సింహాచలం పరిశీలించారు. ఆయనవెంట చేరుకు ఆకివీడు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సుబ్బరాజు, శ్రీయుతులు పాపోలు అరకాలు రాజు, మునీ మాస్టర్ ఉన్నారు.

శ్రీ సింహాచలం తాము చూచిన పరిస్థితులను కలెక్టరుకు, జిల్లా కలెక్టరుకు తెలియజేశారు. (స్వ. వి.)

తణుకు గోదావరిజిల్లా, భీమవరం తాలూకా సమ్మేళనం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ మల్లాడి వెంకట్రాజు కృష్ణారావు అక్టోబరు 24 నుండి వరద ముంపు తొలగించాలని స్థానిక పాలక ఇన్స్పెక్టరు ఆవరణ విచారణ చేశారు.

తక్కావి ఋణాల వసూలు వాయిదా

వైరా ప్రాజెక్టు రైతుల వినతి

ఖమ్మంమెట్టు, అక్టోబరు 27: ఈ సంవత్సరం మెట్టపంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయనీ, వరిపంట యింకా చేతికిరాలేదనీ, ఇలాంటి పరిస్థితులలో తక్కావి ఋణాల వసూలు నిర్బంధంగా సాగించటం తగదనీ, వైరా ప్రాజెక్టు రైతులతరఫున ఒక ప్రతినిధి వర్గం జిల్లా కలెక్టరును కలుసుకుని విజ్ఞప్తి చేసింది.

ప్రతినిధివర్గంలో శ్రీయుతులు కాకుమాని సీతారామయ్య, కొండపోలు వెంకయ్య, చింతనిప్పు వెంకటాద్రి ఉన్నారు. తక్కావి ఋణాలు చెల్లించవలసిందని ఉద్యోగులు రైతులకు స్వల్ప వ్యవధితో నోటీసులు ఇస్తున్నారనీ ఈ ఋణాలు చెల్లించనిపక్షంలో ఆస్తులు జప్తుచేయటం జరుగుతుందని నోటీసులలో పేర్కొంటున్నారనీ వారు కలెక్టరుకు విన్నవించారు. పంటలన్నీ దెబ్బతిన్న ప్రస్తుత సమయంలో రైతులను ఈవిధంగా బాధించటం తగదనీ, కాబట్టి అటువంటి వసూలుతో పాటు తక్కావి ఋణాలు కూడా వసూలు చేయించటం మంచిదనీ సూచించారు. పాతబకాయిలను మాఫీచేసి, మిగతావాటికి లెవెన్యూవాయిదాలపద్ధతిన రాబట్టుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినందుకు రైతులు కృతజ్ఞత తెలుపుతున్నారనీ, అయితే కొన్ని సందర్భాలలో బకాయిల లెక్కలు సక్రమంగా ఉన్నట్లు కనిపించడంలేదనీ ప్రతినిధివర్గ సభ్యులు సూచించారు.

ప్రతివర్గం చెప్పిన విషయాలు విన్నంతటనే కలెక్టరు శ్రద్ధగా విని ఋణాల వసూలు నిలపటం తమచేతిలో లేదనీ, కానీ లెక్కలలో ఏమైనా తేడాలు ఉన్నట్టయితే, ఉద్యోగులు రైతులు కూర్చుని తేల్చుకోవడానికి అభ్యంతరం ఉండదనీ హామీఇచ్చారు.

వైరా ప్రాజెక్టు రైతుల తరఫున రెవిన్యూమంత్రికి కూడా విజ్ఞప్తి పంపుతున్నారు. (స్వ. వి.)



ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు ఏలూరు హిందూ యువజన సంఘ కళాక్షేత్రం కార్యకలాపాలను ఇటీవల సందర్శించారు.

బాపట్లలో కలరావల్ల ఇప్పటికి 40 మంది మృతి

కమీషనర్‌పై ప్రజల ఫిర్యాదు

బాపట్ల, అక్టోబరు 28: ఈ పట్టణంలో 25 తేదీన కలరాసోకిన నలుగురిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పగా, ఆ నలుగురూ మరణించారు.

ఈ వ్యాధివల్ల ఇప్పటికి ఆసుపత్రిలో మరణించినవారి సంఖ్య దాదాపు 40 దాకా ఉంది. వ్యాధి ఇంకా తీవ్రంగానే ఉంది.

పట్టణంలోని వైద్యులు పురపాలక ఆరోగ్యసిబ్బంది, వ్యాధి నివారణకు అవసరమైన చర్యలన్నీ తీసుకుంటున్నారు. హోటళ్ళు, మిఠాయి దుకాణాలు మూసివేయించారు. బావులలో క్లోరిన్ కలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 50 మంది కలరారోగులున్నారు. ఆసుపత్రి వైద్యులు శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీమతి ఎస్. రుక్మిణి చికిత్స చేస్తున్నారు.

పట్టణంలో, ఈ వ్యాధి 18వ తేదీన మొదలైంది. ఆరోజున ఐదుగురికి సోకింది. ఒకరు మరణించారు. పురపాలక సంఘం నడిపే ఆసుపత్రి ఏదీ లేనందున రోగులను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలోకూడా అప్పటికి 6 పడకలు మాత్రమే ఉన్నందున, 20 వ తేదీ రాత్రి కొందరు రోగులు చోటులేక ఆరుబయట గడపవలసి వచ్చినట్లు తెలిసింది. 20 వ తేదీ రాత్రి వ్యాధి తీవ్రతరమైంది; మరణాల సంఖ్యకూడా పెరిగింది.

22 వ తేదీన అదనంగా వచ్చిన ఆరోగ్య సిబ్బంది, స్థానిక వైద్యులు, ప్రజాసేవకులు వాడ వాడలా తిరిగి, ప్రజలకు విరివిగా కలరా ఇంజక్షను ఇచ్చారు. ఆ రాత్రి కలెక్టరు వచ్చారు. అదనపుజిల్లా ఆరోగ్యాధికారి, ప్రాంతీయ ఆరోగ్యాధికారి పురపాలక సంఘ సభ్యులు, పుర ప్రముఖులు కలిసి మాటాడి, వ్యాధి నివారణకు కార్యక్రమం నిర్ణయించారు.

పౌరులు కొందరు, కమీషనర్‌పై కొన్ని ఆరోపణలుచేస్తూ, కలెక్టరుకు విజ్ఞప్తి పత్రం అందజేశారు.

24 వ తేదీ ఉదయం, మళ్ళా కలెక్టరు వచ్చి పరిస్థితి పరిశీలించారు.

పురపాలక సంఘ సమావేశంలో చర్చ

పురపాలక సంఘం 24 వ తేదీ సాయంత్రం సమావేశమైనప్పుడు, శ్రీ శిఖరం సుబ్రహ్మణ్యరావు, ఇతర కార్యక్రమం వాయిదా వేసి ముందు, పట్టణంలో కలరా విషయం చర్చించాలని ఒక తీర్మానం ప్రతిపాదించారు, కొంత చర్చ జరిగిన తరువాత తీర్మానం ఉపసంహరించుకున్నారు. కలరా రోగులకు పాకలు నిర్మించేనిమిత్తం డబ్బు మంజూరుచేస్తూ ఈ సమావేశంలో తీర్మానం ఆమోదించారు. పురప్రముఖులు కొందరు, పురపాలక సంఘం వెంటనే తీసుకోదగిన చర్యలు వివరిస్తూ ఒక విజ్ఞప్తి సమర్పించారు.

పరకాల పురపాలకసంఘం

అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానం ఓటమి

వరంగల్, అక్టోబరు 26: పరకాల పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ టి. ఎన్. రంగాచార్యులపై కమ్యూనిస్టులు తెచ్చిన అవిశ్వాస తీర్మానం 4-7 ఓట్లతో వీగిపోయింది.

అధ్యక్షులు కాంగ్రెసు సభ్యులైనప్పటికీ వర్గ రాజకీయాల ఫలితంగా కాంగ్రెసువారు కొందరు అవిశ్వాసతీర్మానమునకు అనుకూలంగా ఓటుచేశారు.

జరిగిన సమావేశంలో 15 గురు సభ్యులు పాల్గొన్నారు. ఇందు ముగురు ఆఫీసర్లు. ఒక సభ్యుడు, మాజీ పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ టి. కోటయ్య గత నాలుగు సంవత్సరాలనుండి ఇంటిపన్ను చెల్లించని ఫలితంగా సభ్యత్వం కోల్పోయారు.

మిగిలిన 11 గురు సభ్యుల్లో అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా 7 గురును, అనుకూలంగా 4 గురు ఓటుచేశారు.

కళలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ

ఆర్. బి. రామకృష్ణంరాజు సూచన

ఏలూరు, అక్టోబరు 29. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణంరాజు, ఇటీవల ఇక్కడ సన్మానసభలో ప్రసంగిస్తూ, రాజకీయాలతో సంబంధంలేకుండా కళాభివృద్ధి సాగాలని, కళల అభివృద్ధికి ప్రత్యేకం మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయటం మంచిదని తానిదివరకు శ్రీ గోపాలరెడ్డి గారి యందులో సలహా ఇచ్చిఉన్నానని చెప్పారు. ఆంధ్రలో పెద్ద పట్టణాలలో సంగీత నాటక నృత్య కళల అభివృద్ధికి ప్రత్యేకమైన కృషి జరగాలన్నారు.

హిందూ యువజన సంఘ కళాక్షేత్రంలో, రామకృష్ణంరాజుగారికి సన్మానం జరిగింది. కళాక్షేత్రం ధర్మకర్తృమండలి, కార్యవర్గం, సంగీత నాట్య కళాశాలల సంయుక్త అధ్యాపకులు, శ్రీ మోతే కృష్ణారావు స్వాగతపత్రాన్ని చదివి సమర్పించారు.

సభకు శ్రీ కల్లూరి జగన్నాథరావు అధ్యక్షత వహించారు. ఆంధ్రలో నాటకకళలకు, సంగీత నాటక అకాడమీ ద్రవ్య సహాయం చేసి సంగీత నాటకకళల అభివృద్ధికి తోడ్పడాలని శ్రీ శిష్ట్ల బ్రహ్మయ్య కోరారు. ఏలూరు కళాక్షేత్రంవారు నిర్వహిస్తున్న నాట్య కళాశాల ఒక సంవత్సరంలో సాధించిన అభివృద్ధిని సమీక్షించారు. నృత్య నాట్యములకు, ఆహారములకు దుస్తులు తమ నావసరములన్నారు.

శ్రీ రామకృష్ణంరాజు స్వాగతానికి కృతజ్ఞత తెలుపుతూ, కళాక్షేత్రం వంటినాటకశాల కలిగివుండడం ఏలూరు భాగ్యం అన్నారు. నాట్యకళాశాల విద్యార్థుల దుస్తులకు, తక్షణం ద్రవ్య సహాయం చేస్తామని వాగ్దానంచేశారు.

శ్రీ రాజగోరవార్థం నాట్యకళాశాల విద్యార్థినులు భరతనాట్య ప్రదర్శనలు చేశారు. ఈ స్వాగతసభల నిర్వహణలో కళాక్షేత్రం సభ్యులు, శ్రీయుతులు వోరి శివసుబ్బారావు, వోరి రామకోటయ్య కృషి చేశారు.

హైదరాబాదు, అక్టోబరు 28— ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టరు డి. ఎస్. రెడ్డి ఇంగ్లండు, అమెరికా, యూరప్ దేశాలలో పర్యటించి ఇవాళ తిరిగివచ్చారు.

శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారి శిష్యురాలు శ్రీమతి పొట్లూరి ప్రభావతీ భాగవతారిణి ప్రస్తుతం మద్రాసులో అనేకచోట్ల హరికథా గానం చేస్తున్నారు.

విశాఖ జిల్లాలో 6 లక్షల మణుగుల ఉప్పు నష్టం

వానలలో మళ్లు పూర్తిగా నాశనం

విశాఖపట్టణం, అక్టోబరు 28: ఈ చుట్టుప్రక్కల నాదబీపురుకలి చాల చెరువు, కవస, పదిమాక, భీమునిపట్నం ఉప్పు ఫ్యాక్టరీలకు చెందిన మూడువేల ఎకరాల మేరలోగల ఉప్పు మళ్లన్నీ ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంలో పూర్తిగా నాశనమై ఆరు లక్షల మణుగుల ఉప్పు నష్టమైంది.

ఉప్పుమళ్లు మూడురోజుల పాటు వర్షంనీరులో మునిగిఉన్నాయి. వీటి గట్లు పూర్తిగా దెబ్బ తిన్నాయి. ఈ గట్లను తిరిగి పెట్టించడానికి య 2 లక్షలు ఖర్చు చేయవలసి ఉంటుందని తెలిసింది. వర్షాలలో ఈ సీజనులో పండించిన ఉప్పంతా నాశనమైంది.

పండుగ రోజులకు తగుమైనవి.



B.S.C. Quality Shoes

బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారు తయారు చేసినవి

పేరుగల జోళ్లస్టోరులన్నింటిలో దొరుకును.

తలనొప్పి, శీతజ్వరం, నొప్పులు, జలుబు, జ్వరం నుండి
తక్షణ ఉపశమనకు



బెంగాల్ ఇమ్యూనిటీ

డిపోలు: మహేంద్ర & కంపెనీ, 161 గోవిందప్పనాయక్ వీధి, మద్రాసు-1; సౌత్ ఇండియా కెమికల్ & ఫార్మాస్యూటికల్ ఏజన్సీ మెయిన్‌బజారు, విజయవాడ (ఆంధ్ర)

ఈ యువకుడు ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు చెందిన ఒక 'మల్టీ పర్పస్ ప్రాజెక్టు' లో పని చేస్తున్నాడు ఈ బ్రహ్మాండమైన ప్రాజెక్టులు భారత దేశంలో విశాల భూభాగాలకి విద్యుచ్ఛక్తి, నీటిపారుదల సదుపాయం కలుగజేసి ప్రజలకు వీరి సంపదలు, అధునిక జీవన విధానం చేకూరుస్తాయి.

అతని సిగరెట్
సిజర్స్

SC/278 Issued by The Imperial Tobacco Company of India Limited



మీరు మోటారు ఆయిల్ కొనునప్పుడు
అదృష్టం చూడవద్దు

ఎల్లప్పుడు కాస్ట్రోల్

పేరుచెప్పి తీసికొనండి!

మీ డీలరు లేక గారేజి మనిషి మీకు కావలసిన మార్కెను ఊహించ లేడు. అందుచేత మీరు యెప్పుడు కాస్ట్రోల్ పేరు చెప్పి, తీసికొనండి.

కాస్ట్రోల్ ఇండియా అంతటా లభించును.

మోటారులో కెల్ల శ్రేష్ఠమైనది.

సి. సి. వేక్‌ఫీల్డ్ & కంపెనీ, లిమిటెడ్.

(ఇంగ్లాండులో స్థాపింపబడినది. సభ్యుల బాధ్యతలు పరిమితము చేయబడుచున్నవి.)

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు డ్రైవింగ్ ఫోర్స్ అందజేయుచున్నది.

గంటల పంచాంగం

విలంబనామ సం॥ ఆశ్వయుజ బ॥ చతుర్థి 1958 సం॥ అక్టోబరు 31 శుక్రవారం శు॥ చతుర్థి రా 6-0 రోహిణి 11-35 వర్జ్యం 17-31 ల 19-15 ని.
బ॥ పంచమి పూర్తి నవంబరు 1 శనివారం శు॥ పంచమి పూర్తి మృగశిర 18-32 వర్జ్యం 22-30 ల 24-18 ని.

ఆంధ్రపత్రిక

విలంబనామ సం॥ ఆశ్వయుజ బ॥ చతుర్థి
శుక్రవారం

అయూబ్ ఖాన్

పాకిస్తాన్‌లో జరుగుతున్న సంఘటనలు ఆ ప్రభుత్వం వెల్లడించినంత మేరకే, అనుమతించినంత వరకే బహిర్గతం అవుతున్నాయి. కానీ అక్టోబరు 7న ప్రారంభమయిన పరిపాలన పరివర్తనం అక్టోబరు 28 నాటికి ముగిసిందనే చెప్పవచ్చు.

అక్కడ రాజకీయవాదులు తెరమరుగుకు పోయారు. పరిపాలనతో సంబంధం గల ప్రత్యక్ష రాజకీయవాది జనరల్ ఇస్కందర్ మీర్జాను అక్టోబరు 28-న తొలగించి, జనరల్ అయూబ్ ఖాన్ సంపూర్ణాధిపత్యం స్వీకరించారు.

రాజకీయాలు ఎంత విచిత్ర భావాలను ప్రజానీకానికి కలిగించగలవో, అవి మాటుమణిగినప్పుడు అంతకంటే ఎక్కువ వైవిధ్యంగల విచిత్ర భావాలను, అనుభవాలను కలిగించుతాయి. రాజకీయవాదులు పరిపాలనా వధులు కానప్పుడు సాధారణంగా జరిగే తంతు అదే. పులి మీద పుట్రలాగా, కొన్నిచోట్ల రాజకీయ వాదులుపోయి అధికారవాదులు పరిపాలన సాగించడం ప్రారంభిస్తారు. రాజకీయ వాదుల తప్పిదాలకు ప్రజలు పరిహారం చెల్లించుకోవలసి వస్తుంది.

పాకిస్తాన్‌లో అక్టోబరు 7 నుంచీ ప్రజల ప్రసక్తే వినరావటంలేదు. అంతకుముందు, ఆ ప్రజలు సుఖంగా ఉన్నారని కాదు. ప్రస్తుత ప్రభుత్వంలో ప్రజావాణి వ్యక్తమయ్యే అవకాశాలు లేవనే అనాలి. ఇది తాత్కాలికమే కావచ్చు. అయితే అక్రమ వ్యాపారులను శిక్షించడం వల్ల జరిగే మేలును, సైనిక శాసనాలవల్ల (ఉదాహరణకు జాతీయగీతం సినిమాలలో పాడేటప్పుడు అందరూ నిలబడాలనే ఉత్తరువు) జరుగుతున్న చిక్కులను ప్రభుత్వానికి విన్నవించుకోడానికి ముందు ముందు ప్రజలు ఏ విధానాన్ని అనుసరిస్తారో తెలియదు.

జనరల్ అయూబ్ ఖాన్‌ది నియంతృత్వ పరిపాలన కాకపోవచ్చు. సైనికులు రాజకీయాలకు దూరంగా ఉండి, బయటివారెవరూ దేశాన్ని కబళించకుండా కాపాడుతూ ఉండాలని కొత్త అధ్యక్షుడు సందేశమిచ్చారు. అధ్యక్షుని మంత్రి మండలిలో రాజకీయ వాదులెవరూ లేరు. భారత వ్యతిరేక ప్రసంగాలు ఇటీవల అట్టే లేకపోయినప్పటికీ, సరిహద్దు సంఘటనలు చెదురుగా జరుగుతూనే ఉన్నాయి. తూర్పు పాకిస్తాన్‌లోని భారతీయ కార్మికులను కొందరిని బహిష్కరించడం కూడా జరిగింది. గత పన్నెండు వర్లుగా పాకిస్తాన్, భారతదేశానికి ఒక పేచీకోరు పొరుగుగా తయారైన మాట వాస్తవం. ఇక నుంచి ఎట్లా వ్యవహరిస్తుందన్నది ముఖ్యాంశమే. స్వ్రహూమాన్ సంప్రదింపులను అయూబ్ ఖాన్ కొనసాగిస్తారా? వివిధ సమస్యల పరిష్కారానికి సామరస్యంగా ప్రయత్నిస్తారా? ఏమీ చెప్పలేము.

ఈ లోగా పాకిస్తాన్‌లో జరిగే సంఘటనలపట్ల మనం ఆక్షేపణ చూపడం నిష్ప్రయోజనం; శ్రద్ధతో గమనిస్తూండడం మాత్రం మనవిధి. కాముూ ఒక ప్రత్యేక జాతేనని ఋజువు చేసుకోడానికి ఎంతో హింసాకాండ జరిపిన ఆ ప్రాంతీయులు ఇక ముందు ఏమి చేస్తారో గమనిస్తూ తగిన జాగరూకతతో వ్యవహరించవలసిన బాధ్యత భారత ప్రభుత్వానిది.

విదేశాలలో భారత వస్తువుల విక్రయం

శ్రీ వెర్నర్ స్టెల్జర్ సూచనలు

మద్రాసు, అక్టోబరు 30: జర్మన్ ఎగుమతి వ్యాపారాభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ వెర్నర్ స్టెల్జర్ నిన్న సాయంత్రం ఆంధ్ర వాణిజ్యమండలిపక్ష విదేశాలలో భారత వస్తువుల విక్రయముల అభివృద్ధి గూర్చి సూచనలు చేశారు.

శ్రీ వెర్నరు మండలి అధ్యక్షుడు శ్రీ వి. ఎం. తిరుమలై చెట్టి స్వాగతం ఇచ్చి జర్మనీ, భారతదేశాల మధ్య వ్యాపారం లేదా ఎక్కువగా వుందని పశ్చిమజర్మనీ పరోక్షంగానైనా ప్రత్యక్షంగా భారతవస్తువులను దిగుమతి చేసుకోవాలని సూచించారు.

పశ్చిమజర్మనీ కృషిని తెలిపి శ్రీ వెర్నరు ఎగుమతి వ్యాపారాభివృద్ధికి యుద్ధానంతరం పశ్చిమజర్మనీ అనుసరించిన పద్ధతులను భారతదేశంకూడా ఉపయోగంగా అనుకరించవచ్చని సలహా ఇచ్చారు.

యుద్ధానంతరం అమెరికాలో జర్మనీ వస్తువుల విక్రయాలను పెంపొందించే నిమిత్తం 'ఎగుమతి వ్యాపారాభివృద్ధి సంఘం' వొక దానిని ఏర్పాటుచేశామన్నారు. వర్తకులు, ప్రభుత్వం కలిసి ఏర్పాటుచేసుకున్న ఈ సంస్థ ప్రత్యక్షంగా వ్యాపారం చేయకపోయినా వ్యాపార అవకాశాలను పరిశీలించి సమాచారం సేకరించి ఉభయ దేశాల ఎగుమతి, దిగుమతి వ్యాపారస్థులను అనుసంధానం చేయటానికి పనికివచ్చిందన్నారు.

దీనిని ఎగుమతి వ్యాపారాభివృద్ధి అనటంకంటే విక్రయముల అభివృద్ధి అని అంటే బాగుంటుంది. విక్రయముల అభివృద్ధికి భారత వర్తకులు తమ వస్తువులగూర్చి ప్రచారం చేయటం అవసరమని శ్రీ వెర్నరు చెప్పారు.

శ్రీ వి. ఆర్. భక్తవత్సలం వందనములర్పించారు.

శ్రీ వెర్నరు నగరంలోవుండగా దక్షిణ భారత వాణిజ్యమండలి హిందూస్తాన్ వాణిజ్యమండలి, తమిళ వాణిజ్యమండలి సభ్యులనుకూడా కలుసుకొని ఎగుమతి వ్యాపారాభివృద్ధిగూర్చి చర్చించారు.

శ్రీ వెర్నరు తమ పరిశీలనా పర్యటన అనంతరం భారత ప్రభుత్వానికి, పశ్చిమ జర్మని ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తారు.

రష్యా, పోలెండ్‌ల సంబంధాలు

కృశ్చేవ్ సంతృప్తి

లండన్, అక్టోబరు 28: రష్యా పోలెండ్‌ల మధ్య ఇప్పుడున్న సంబంధాల విషయమై సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ ఎంతో సంతృప్తిని వెల్లడించారు. 1956 నుంచి పోలెండ్, తనకు అనుకూలమైన సామ్యవాద పంథాను అనుసరిస్తున్నది.

మాస్కోలోని పోలెండ్ రాయబార కార్యాలయంవద్ద పోలిష్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వాదిస్లావ్ గోముల్కా ఏర్పాటుచేసిన విందులో శ్రీ కృశ్చేవ్ మాట్లాడుతూ పటిష్ఠము, అవిచ్ఛిన్నము అయిన సఖ్యత ప్రాతిపదికగా నేడున్న పోలిష్ సోవియట్ సంబంధాలు ఇంకా వన్నె హెచ్చి ప్రగాఢము అవుతున్నాయన్నారు.

బ్రిటన్, నైజీరియాలమధ్య ఒప్పందం

లండన్, అక్టోబరు 28: పశ్చిమ ఆఫ్రికా సమాఖ్య 1960 లో స్వతంత్రం కొనటంతోనే, రక్షణ, విదేశ విషయాలలో బ్రిటన్, నైజీరియాలు పరస్పరం యిచ్చుకొనే సహాయాన్ని గురించి, ఉభయులమధ్య ఏర్పడే ఒప్పందానికి ...

ఆంధ్ర ఆస్థాన కవికి రాష్ట్రపతి సన్మానం

విజ్జీకి పద్మభూషణ్ బిరుదు: నర్గీస్‌కు, దేవికారాణికి పద్మశ్రీ

న్యూఢిల్లీ, అక్టోబరు 29: రాష్ట్రపతిభవనంలో నేటి సాయంకాలం 34 మందికి రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ బిరుదులను ఇచ్చి గౌరవించారు. వీరిలో శ్రీయుతులు కార్వే, శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, విజయనగరం మహారాజకుమార్, తిరుపతిరాజు, మోటూరి సత్యనారాయణ, శ్రీమతి నర్గీస్, దేవికారాణి ప్రభృతులున్నారు.

ప్రముఖ సంఘసేవకుడు, విద్యావేత్త, స్త్రీవిద్యా మార్గదర్శకులు అయిన డా॥ కార్వేకు 'భారతరత్న' బిరుదు నిచ్చారు. ఈ సంవత్సరం ఈ బిరుదు పొందినవారు ఈయన ఒక్కరే. శ్రీ ఘనశ్యామ్‌దాస్ బిర్లా క్రిందటి సంవత్సరం బిరుదు ప్రదానోత్సవ సభకు హాజరు కాలేకపోయినందున ఇప్పుడు ఆ బిరుదాన్ని స్వీకరించారు.

పన్నెండు మందికి 'పద్మభూషణ్' బిరుదును, 16 మందికి 'పద్మశ్రీ' బిరుదును చేసి బహూకరించారు.

తొలిసారిగా ముగ్గురు సంస్కృత పండితులకు, ఒక అరబ్బీ పండితునికి ప్రాచ్యవిద్యా పురోభివృద్ధికి వారు చేసిన కృషి, వొసగిన యోగ్యతా పత్రాలు, దుశ్శాలువలూ బహూకరించారు. వీరిలో ఆంధ్ర ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి ఒకరు. మిగిలినవారు పండిత గిరిధర శర్మ చతుర్వేది, డాక్టరు పాండురంగ వామన కేన్, శ్రీ విధుశేఖర భట్టాచార్య (సంస్కృత పండితులు), డాక్టర్ మహమ్మద్ జుబాయిల్ సిద్దీ (అరబ్ పండితులు).

సామాజిక శాస్త్రంలో ప్రముఖ రచయితగా ప్రసిద్ధికెక్కిన ఆచార్య ధూర్జటి తిరుపతిరాజు, క్రికెట్ లో అంతర్జాతీయ ఖ్యాతిగడించిన విజయనగరం మహారాజకుమార్ (విజ్జీ)కు, ప్రముఖ చిత్రకారుడు, శిల్పి శ్రీ దేవీప్రసాద్ రాయ్ చౌదరికి 'పద్మభూషణ్' బిరుదు ఇచ్చారు. ఈ బిరుదు పొందినవారిలో ఉస్తాద్ అల్లాఉద్దీన్‌ఖాన్ (సంగీతం), శ్రీ సలీం అలీ (పక్షిశాస్త్రం), డాక్టరు రుస్తుంజాల్ వకీల్ (మానసిక చికిత్సా శాస్త్రం), శ్రీ జహంగీర్ ఘాంది (వాణిజ్య పారిశ్రామికరంగం), రాజా రాణా హనూమాన్ సింగ్ (పోలో ఆటగాడు) డాక్టర్ నారాయణ్ సుబ్బరావ్ హార్డీకర్ (రాష్ట్రీయ సేవామండలి), శ్రీమతి కమలిహ (సంఘసేవ), శ్రీ మార్తాండ ఆర్యన్ (ఖగోళ శాస్త్రం), డాక్టరు దారాషా నోషెర్వాన్ వాడియా (భూగర్భ శాస్త్రం) కూడా ఉన్నారు.

దక్షిణభారత హిందీ ప్రచారసభ ప్రధాన కార్యదర్శి శ్రీ మోటూరి సత్యనారాయణకు, ప్రముఖ బెంగాలీ చిత్ర దర్శకుడు శ్రీ దేవకీకుమార్ బోస్, రవీంద్ర మహాకవి మనుమరాలు, భారత చలనచిత్ర రంగంలో తొలి నటి అయిన శ్రీమతి దేవికారాణికి, ప్రముఖ నటీమణి శ్రీమతి నర్గీస్‌కు, 'పథేర్ పాంచాలి' దర్శకుడు శ్రీ సత్యజిత్ రాయ్‌కు 'పద్మశ్రీ' బిరుదు ఇచ్చారు. శ్రీమతి ఫాతిమా ఇస్మాయిల్ (సంఘసేవ) డా॥ బి. సెహ్గువాన్ (ఖనిజశాస్త్రం) శ్రీ శంభూ మహారాజ్ (కథక్ నృత్యం) శ్రీ రామచంద్ర వర్మ (హిందీ పండితుడు) కుమ్వార్ దిగ్విజయ్‌సింగ్ (హాకీ) శ్రీ భూపతి ఏకాంబరనాథ్ (అంబర్ చర్ఖా కనుగొన్నారు) డా॥ బెంజమిన్ పియరీపాల్ (కొత్తరకాల ఉత్పత్తి కృషి) సర్దార్ బల్వంత్ సింగ్ పూరి (రెడ్ క్రాస్) డా॥ ఎల్. ఎ. రామదాస్ (గ్రామ పంచాంగాల తయారీకి బాధ్యుడు) బ్రిగేడియర్ రాం సింగ్ (నాగప్రాంతంలో కృషి) డా॥ అరకుల నాగరాజారావు (కొత్తిక సోడా, రసాయనిక ఎరువులు, మ్యాప్ ప్రింట్ ఫ్యాక్టరీల అభివృద్ధికి కృషి) కు కూడా ఈ బిరుదు ఇచ్చారు.

ఈ ఉత్సవానికి వారిలో ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, కేంద్ర మంత్రులు, ప్రముఖ శాస్త్రవేత్తలు, సంగీతవిద్వాంసులు, రచయితలు, సంఘసేవకులు హాజరయ్యారు.

ప్రాణాలు మీదికి తెచ్చిన పచ్చడి

బెంగుళూరు, అక్టోబరు 29: మైసూరు సమీపంలోని గుండ్లుపేటలో క్రిందటి ఆదివారంనాడు దాదాపు 200 మంది వున్నట్లుండి ఆస్పత్రిలో చేరవలసి రావటానికి కారణం అక్కడి ఒక హోటల్‌లో ఆ రోజున పాసిపోయిన పచ్చడి వడ్డించబడటమేనని ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్. శేషగిరిరావు తెలిపారు.

డాక్టర్ రావు అక్కడనుంచి ఈ రోజే తిరిగివచ్చారు. ఆ రోజున వాంతులు, విరేచనాలు అయి, జ్వరం వచ్చినవారంతా నెమ్మదిగా తేరుకున్నారని ఆయన చెప్పారు. ఆ హోటల్ యజమాని కుటుంబంలోని వారుకూడా ఆ పచ్చడితిన్నందువల్ల రుగ్మతలో నైనారు ...

ఆచారాలు వేరైనా మతం ఒకటే

శ్రీ విశ్వేశతీర్థస్వామి ప్రబోధం

మద్రాసు, అక్టోబరు 27: మూడు నెలలనుంచీ ఇక్కడ చాతుర్మాస్యదీక్ష గడుపుతున్న పేజావర (ఉడిపి) మఠాధిపతిస్వామి శ్రీ విశ్వేశతీర్థ శ్రీ పదంగళు వారు నిన్నటితో దీక్షను ముగించారు.

నిన్న సాయంత్రం భక్తుల సదస్సులో శ్రీ విశ్వేశతీర్థస్వామి వీడ్కోలు సందేశాన్నిస్తూ, ఎవరి ఆచారం ప్రకారం వారు మతాన్ని అనుష్ఠించినా, ద్వైత అద్వైత విశిష్టాద్వైత శైవవిభాగాలన్నీ వైదికమతానికి చెందినవే అనే సత్యాన్ని విస్మరించరాదనీ, పరస్పరం అర్థంచేసుకుని మెలగుతూ వైదిక ధర్మాన్ని నిలబెట్టాలనీ, తగాదా లాడరాదనీ ప్రబోధించారు.

ఈ సమస్యపైన మఠాధిపతులకు కూడా ఏకాభిప్రాయం కుదరడం అవసరమని చెపూ, తాము కంచి కామకోటి పీఠ అధిపతితోనూ, అహోబిలం పీఠాధిపతితో, శైవ పీఠాధ్యక్షులతో సంప్రదింపులు జరిపినామనీ, త్వరలో ఒక సంయుక్త ప్రకటన వెలువడనున్నదనీ స్వామివారు ప్రకటించారు.

ప్రజలందరూ తాము వివిధ చేసేవారు అయినప్పటికీ, భగవానుని మాత్రం విస్మరించరాదని శ్రీ విశ్వేశతీర్థస్వామి హితవు చెప్పారు.

"ధనికుల ధనం సముద్రజలంలాంటిది. సముద్రునికివున్న ప్రసాదగుణం ఉంటే ఆ జలమే మేఘాలను కలిగించి, ప్రాణులకు సంతుష్టి నిచ్చి, కడకు సముద్రంలో చేరుతుంది. సద్వినియోగమయ్యే ధనం, సముద్రజలంలాగా తరగదు" అని స్వాములవారు అన్నారు.

తమకు ఇన్నాళ్లూ ఆతిధ్యం ఇచ్చిన శ్రీ కె. సీతారామరావుకు, స్వామివారు ఒక హారాన్ని బహూకరించారు. శ్రీ భగవత్సంకీర్తనం చేశారు. శ్రీ శేషలాల్ శాస్త్రి, శ్రీ శ్రీధరన్ పురజనులు తిరుపుత స్వాములవారికి వందనములర్పించారు.

కర్మ, భక్తి, జ్ఞాన యోగాలు సమానమే

హయగ్రీవోత్సవాలలో ప్రసంగాలు

వరంగల్లు, అక్టోబరు 21: భగవద్గీతలో పేర్కొన్న కర్మ, జ్ఞాన, భక్తి, యోగాలు మూడు సమాన ప్రతిపత్తిలో ఉన్నాయని మూడింటికి అవినాభావ సంబంధం కలదని శ్రీ కె. క. లక్ష్మీనరసింహాచార్యులు 18 వ తేదీన జరిగిన హయగ్రీవోత్సవాల కార్యక్రమంలో ప్రసంగిస్తూ తమ అభిప్రాయం వెల్లడించారు.

గత వారంరోజులుగా జరుగుతున్న శ్రీ హయగ్రీవోత్సవాలు నేటితో పరిసమాప్తమైనవి. ఈ ఉత్సవ కార్యక్రమాలు శ్రీ వైష్ణవ మహాసభల కార్యదర్శులు, శ్రీ టి. రామానుజాచార్యులు, శ్రీ ఎం. నరసింహాచార్యులు, నిర్వహించారు. 18 నాటి కార్యక్రమంలో శ్రీ కె. కం. లక్ష్మీనరసింహాచార్యులు "భగవద్గీత ప్రశంస" విషయంపై ఉపన్యసిస్తూ ఉపనిషత్సారమే 'భగవద్గీత' అన్నారు. ప్రస్థానత్రయంలో భగవద్గీత ఒకటని ఈ కారణంచేతనే త్రిమతాచార్యులు భాష్యాలు వ్రాశారని చెప్పారు.

గీతలో కర్మ, జ్ఞాన, భక్తియోగాలు మూడు సమాన ప్రతిపత్తిలో ఉన్నాయనీ, ఈ మూడింటిలో అవినాభావ సంబంధముందని, భావిస్తున్నారు.

హయగ్రీవావతారం గూర్చి శ్రీ లోకాచార్యులు వివరించారు. ఇంకా ఈ ఉత్సవ కార్యక్రమాల్లో శ్రీయుతులు భాగవతి భాస్కరలింగ శాస్త్రి, విశ్వనాథ వెంకటేశ్వరశాస్త్రి అమంద వెంకట్రామ్, రఘునాధాచార్యులు, సంగరాచార్యులు ప్రభృతులు ఉపన్యసించారు.

మద్రాసు, అక్టోబరు 29: ఆంధ్ర ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రివిన్యూ మంత్రి శ్రీ పట్టాభిరామారావు ఇవ్వాళ మధ్యాహ్నం సచివాలయానికి వెళ్ళి కొంతసేపు శాసనసభా కార్య ...

ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థలు

విద్యాశాఖ డైరెక్టరు వివరణ

హైదరాబాదు, అక్టోబరు 29: ఆంధ్రప్రదేశ్‌లో 1956-57 సంవత్సరాంతమునకు మొత్తం 38,250 విద్యాసంస్థలున్నాయి. అందులో 32,516 బాలురవి 781 బాలికలవి. బాలికలకు సాధారణ విద్య, ప్రత్యేకవిద్య ఇచ్చే బాలికా పాఠశాలలు తెలంగాణాలో 604 ఆంధ్రలో 87 వున్నట్లు, బాలికలనిమిత్తం వృత్తి విద్యాసంస్థలు తెలంగాణాలో ఒకటి, ఆంధ్రలో 86 వున్నట్లు విద్యాశాఖ డైరెక్టరు నివేదికద్వారా తెలుస్తోంది.

1956-57 లో ఆంధ్రప్రాంతంలోని విజయవాడ, అనకాపల్లి, నరసాపురంలోని మహాయకళాశాలలు ద్వితీయ శ్రేణి నుండి ప్రథమ శ్రేణికి మార్చారు. తిరుపతిలోని పద్మావతి స్త్రీలకళాశాలను కూడా ప్రథమశ్రేణికి మార్చారు. ఉపాధ్యాయులను ఎక్కువగా తయారుచేసే ఉద్దేశ్యంతో ఏక సంవత్సర సెకండరీగ్రేడు ట్రయినింగ్ తరగతులను 8 బోధనా కళాశాలలో ప్రారంభించారు. రాజమండ్రి బోధనా కళాశాలలో హిందీ సంస్కృత పండితుల శిక్షణా తరగతిని ప్రారంభించారు బాలురకు గాను ఆరు ఓరియంటల్ సెకండరీ పాఠశాలలను కొత్తగా ఏర్పాటుచేశారు. నివేదిక కాలంలో కొత్తగ 100 ఏకోపాధ్యాయ పాఠశాలలను, 24 జూనియర్, 6 సీనియర్ బేసిక్ పాఠశాలలను, 70 సర్వజన పాఠశాలలను, 28 గ్రంధాలయ శాఖలను 8 ఆట్యాడా కేంద్రాలను ఏర్పాటుచేశారు.

ఇంతేగాక కొత్తగా 16 యన్.సి.సి. సీనియర్ డివిజన్‌యూనిట్లను ఏర్పాటు చేశారు.

తెలంగాణాలో పురుషులకు 6 స్త్రీలకు ఒక కళాశాలను ప్రారంభించారు. 11 కేంద్ర ప్రాథమిక పాఠశాలలను, 814 ఏకోపాధ్యాయ సహాయ పాఠశాలలను తెరచారు. దీనికి తోడు గా 82 సహాయ పాఠశాలలను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చారు. జిల్లాల్లో 18 సీనియర్ బేసిక్ పాఠశాలలను ప్రారంభించి రెండు సాంఘిక విద్యాశిక్షణా తరగతులను ఏర్పాటు చేశారు. 7 యన్. సి. సి. సీనియర్ డివిజన్‌లను ఏర్పాటుచేశారు.

ప్రాథమిక ఉపాధ్యాయులలో శిక్షణ పొందినవారు, శిక్షణ పొందనివారిమధ్య దామాషా ఆంధ్రలో 38:1 తెలంగాణాలో 1:4 గా వుంది. బేసిక్ శిక్షణపొందిన, పొందనివారి దామాషా ఆంధ్రలో 425:1 తెలంగాణాలో 1:3 గా వుంది. ఆంధ్రప్రాంతంలో 83 తెలంగాణాలో 818 ప్రాథమిక పాఠశాలలను బేసిక్ పాఠశాలలుగా మార్చారు. శిక్షణ పొందిన సెకండరీ ఉపాధ్యాయుల దామాషా ఆంధ్రలో 9:1 తెలంగాణాలో 1:1 గా వుంది మొత్తం 725 పురుషులు, 157 మంది స్త్రీలు పట్టభద్రులు వివిధ బోధనా కళాశాలల్లో శిక్షణ పొందుతున్నారు.

ఆంధ్ర ప్రాంతంలో ఆదివాసులకు లోయరు సెకండరీ, హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలో ఉచితంగా విద్య ఇస్తున్నారు. షష్టఫారంవరకు బాలురకు కూడా ఉచితంగా విద్య లభిస్తోంది. ఈ సౌకర్యాన్ని 1957-58 లో ఏడవ తరగతికి 1958-59 లో 8 వ తరగతికి ఇవ్వదలచారు.

రాష్ట్రంలో 4 వైద్య కళాశాలలు, 2 పశువైద్య కళాశాలలు, 3 వ్యవసాయ కళాశాలలు, 4 ఇంజనీరింగ్ కళాశాలలు వున్నాయి. రాష్ట్రంలోని 17 నర్సరీ పాఠశాలలో 1288 గురు విద్యార్థులు వున్నారు. ఆంధ్రలో 8 నర్సరీ పాఠశాలలో 288, తెలంగాణాలో 9 నర్సరీ పాఠశాలలో 1045 మంది విద్యార్థులు వున్నారు.

ఆంధ్ర ప్రాంతంలో 62 ఓరియంటల్ పాఠశాలల్లో 8,278 గురు, తెలంగాణాలో 9 పాఠశాలల్లో 982 మంది చదువుతున్నారు. ఆంధ్ర ప్రాంతంలో 1862 సార్వజనిక గ్రంథాలయాలు, తెలంగాణాలో 56 వున్నాయి.

ఆంధ్ర ప్రాంతంలో సాధారణ విద్యకు కేటాయించిన రు 34.49 లక్షలకు రు 21.59 లక్షలు అంటే 62% ఖర్చు అయింది. తెలంగాణాలో రు 28.8 లక్షలకు రు 8.5 లక్షలు అంటే 12.5% ఖర్చు అయింది.

సముద్రపు పోటుకు 200 ప్రాణాలు బలి

ఢక్కా, అక్టోబరు 29: తూర్పు పాకిస్తాన్ దక్షిణ కోస్తాలోని బారిసాల్, పటువాఖాలి జిల్లాలు సముద్రపు పోటుకు గురిఅయాయనీ, అందువల్ల దాదాపు 200 మంది ప్రాణాలు కోల్పోయివుంటారనీ తెలియవస్తున్నది. క్రిందటివారం ఈ జిల్లాలు తుపానుకు గురిఅయాయి చాలా ఇళ్ళు కూలిపోయాయనీ, పడవలు మునిగిపోయాయనీ కూడా తెలుస్తున్నది.

జోర్హాట్ (అస్సాం), అక్టోబరు 29. సాయుధులైన నాగా తిరుగుబాటుదారులు ఇటీవల శివసాగరంలో కనీసం పదిఇళ్ళమీద పడి సామ్ముసాహూదోచుకుపోయారని అధికారవర్గాలు తెలిపింది. వీరి అక్రుత్యాలు ఈ మధ్య మళ్ళీ ...

ప్రజాస్వామ్యానికి కాపు స్థానికపాలన

కార్పొరేషన్ సంస్థాపనోత్సవంలో పాటిల్ ఉపన్యాసం

మద్రాసు, అక్టోబరు 30: కష్టార్జితమైన స్వాతంత్ర్యం నిలబడాలంటే స్థానికస్వపరిపాలనలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వేళ్లు పాదుకోవాలని కేంద్ర రవాణా, తంతితపాలా మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ చెప్పారు.

ఇరుగు పొరుగు రాజ్యాలలో సైనిక పాలన తల ఎత్తుతున్న ఈ కాలంలో భారతదేశంలో స్థానిక స్వపరిపాలన పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి కాపుదల గావటం అత్యంత అవసరం అని అన్నారు.

మద్రాస్ నగరపాలక సంఘ సంస్థాపన తినోత్సవంలో ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా బ్రిటిష్ పరిపాలనలోవలె స్థానిక స్వపరిపాలనను నిర్లక్ష్యం చేస్తున్నందుకు విచారం తెలిపారు.

"పార్లమెంటరీ ప్రజాస్వామ్యం జయప్రదం అయిన పాశ్చాత్య దేశాలలో స్థానిక సంస్థలు సంపూర్ణ అధికారంతో వుంటున్నాయి. ఇక్కడ ఆ స్థితి వ్యుత్క్రమంగా వుంది. భారతదేశంలో స్థానిక స్వపరిపాలనను సంస్కరించి కట్టుదిట్టంగా వుండటం అవసరం. మన దేశంలో ఏ మాత్రం పలుకుబడివున్నా నగర పార్లమెంటు సభ్యత్వాన్నే ఆశిస్తారు. శాసనసభకు, పురపాలక సంఘ సభ్యత్వాలు వారి కంటికి ఆనవు. స్థానిక సంస్థలలో అనుభవం లేనివారు సరాసరి పార్లమెంటుకు శాసనసభలకు రావటం వలన శాసనసభ విస్తారంగా వుంటున్నాయి.

అంతేగాక స్థానిక సంస్థల ఆర్థికస్థితి కూడా అధ్వాన్నంగా వుంది. ఆదాయ మార్గాలు, అధికారాలను ఎక్కువ చేయనిదే స్థానిక సంస్థలు ప్రజోపకారం కాజాలవు. ప్రభుత్వాలు కొన్ని పన్నులను స్థానిక సంస్థలకు వదిలి వేయాలి. స్థానిక సంస్థలు కూడా పథకాలను ఆలోచించాలి. వినోదపుపన్ను లాంటివి పూర్తిగా స్థానిక సంస్థలకు చెందటం న్యాయం" అని శ్రీ పాటిల్ అన్నారు.

అభ్యుదయ పంథాలో పనిచేస్తున్నందుకు శ్రీ పాటిల్ మద్రాసు నగరపాలక సంఘాన్ని అభినందించారు. అయితే స్త్రీని మేయరుగా ఎన్నుకోడానికి ఇన్ని సంవత్సరాలు తీసుకున్నందుకు మాత్రం అభినందించలేను. (నవ్వు) ప్రభుత్వానికి మీకు సంబంధాలు దక్కగా వున్నాయని తెలుసుకోవటానికి చాల సంతోషంగా వుంది." అని కూడా చెప్పారు. మద్రాసు సుందరంగా వుంచే నగరాలలో ఒకటని శ్రీ పాటిల్ అన్నారు.

ఉత్సవం కార్పొరేషన్ వేదికయందులో జరిగింది. ముఖ్యమంత్రి శ్రీ కామరాజు అధ్యక్షత వహించారు. రాగానే శ్రీ పాటిల్ యన్. సి. సి. ఎ. సి. సి దళాల వందనం స్వీకరించి విద్యార్థులను చూచారు. ఈ సందర్భంలో కార్పొరేషన్ కార్యక్రమాలు ప్రదర్శించే పెద్ద ఊరేగింపు జరిగింది. ఈ ఊరేగింపుకు నాయకత్వం వహించిన ఏనుగు, శ్రీ పాటిల్ కు పూలమాల వేసింది. అంతు ప్రదర్శనశాలలోని రెండు చింపంజీలు శ్రీ పాటిల్ తో కరచాలనం చేశాయి. బాలభటులచే యోగాసనములు బాలికలచే నృత్యప్రదర్శనం కూడా జరిగింది.

ప్రారంభంలో శ్రీ పాటిల్ కు మేయరు శ్రీమతి తారాచెరియన్ స్వాగతం చెప్పారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నార్, డాక్టర్ యం. కృష్ణారావు డాక్టరు సయ్యద్ నియాంతుల్లా, శ్రీ ఎస్. పార్థసారధి చెట్టి, శ్రీయం. రాధాకృష్ణపిళ్ళై, శ్రీ జి. రాజమన్నార్ నగర అవసరాలగూర్చి ప్రసంగించారు.

డిప్యూటీ మేయర్ శ్రీ యస్. కంకరన్ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, లోకసభ సభాపతి పంపిన సందేశాలను వినిపించారు. కమిషనర్ శ్రీ సి. రాంసుందరం వందనము లర్పించారు.

శ్రీ పాటిల్, సహాయమంత్రి శ్రీ రాజ్ బహదూర్ లగౌరవార్థం మేయర్ శ్రీమతి తారాచెరియన్ రాత్రి రిసెప్షన్ భోజనంవద్ద విందుచేశారు.

దగ్గ విషయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పండితగోష్ఠిలో శ్రీ జి. లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ సంస్కృతభాష నేటికి అధునికు లెన్నడు విస్మరించరాదని, మన సంస్కృతికి సంస్కృతం గొప్ప నిధివంటి దనుకొందని చెప్పారు. హిందుభాషల వికాసానికి సంస్కృత భాషే కారణమన్నారు. ఈ దేవభాషోద్ధరణకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషి శ్లాఘనీయమన్నారు. తరువాత శ్రీ విశ్వనాథ వెంకటేశ్వరశాస్త్రి మాట్లాడుతూ ప్రస్తుతం సంస్కృతభాష విచ్ఛిన్నంగా తీసికొన్న విద్యార్థులు పాశ్చాత్య ప్రకారం కొన్ని అవకతవకలున్నవని ప్రక్రియల్లో వరిమితి నికల్పించి సంస్కృత సమగ్ర వ్యయాపాన్ని చూడ లేకపోతున్నవని విమర్శించారు.

ఉత్సవ నిర్వాహకులు శ్రీ ముదుంబై రామానుజాచార్యులు సభికులకు వందనలర్పించారు.

సంస్కృత ప్రాముఖ్యం విస్మరించరాదు

పండితగోష్ఠిలో సూచన

వరంగల్లు, అక్టోబరు 28: సంస్కృత విద్యామండలి ఆదేశానుసారం జరిగిన శరన్నవరాత్ర్యుత్సవాలు నిన్నటితో సమాప్తమైనవి. ఈ ఉత్సవాలను ఆదాయపు పన్ను ఉద్యోగి శ్రీ కె. వి. చారి ప్రారంభించారు. ఉత్సవ అధ్యక్షులు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ చెరుకు కొండయ్య ప్రారంభోపన్యాసంలో ఈ ఉత్సవ కార్యక్రమాల్లో రాజేంద్రప్రసాద్ ...

మహా గుజరాత్ ఉద్యమం ఆగదు

శ్రీ యాజ్ఞిక్ ప్రకటన

అహమ్మదాబాదు, అక్టోబరు 28: మహాగుజరాత్ జనతా పరిషత్తు, దాని పక్షులూ ఇటీవల జరిగిన అఖిల భారత కాంగ్రెసు మహాసభలలో ప్రధాని శ్రీ నెహ్రూ విరసించినా, లక్ష్యం నెరవేరేదాకా ఉద్యమాన్ని సాగించుతామని ఆ పరిషత్తు అధ్యక్షుడు పార్లమెంటుసభ్యుడు శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ ప్రకటించారు. బొంబాయి రాష్ట్రంలో ప్రతిపక్ష పక్షాలు శాసిస్తు పద్ధతులను అనుసరిస్తున్నవని ప్రధాని అన్నమాటలకు శ్రీ యాజ్ఞిక్ గట్టిగా ఆక్షేపణ తెలియజేశారు. కటుబాట్లతో ప్రశాంతంగా పరిమత్తు సాగిస్తున్న ఉద్యమం నిష్పాక్షిక పరిశీలకుల చాలా మందికి నచ్చిందంటూ, గుజరాత్ ప్రజలు చేస్తున్న త్యాగాలూ, పడుతున్న బాధల ఫలితంగా జాతీయ నాయకులు చివరి మారి ప్రత్యేక మహాగుజరాత్ ఏర్పాటు కావాలనే కోరికను సరిగా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నామని శ్రీ యాజ్ఞిక్ అన్నారు.

ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది: "మనుషులు జంతువుల మాదిరిగా వ్యవహరించిన తీరులో మా పరిస్థితి గ్రహించ ఉన్నదని శ్రీ నెహ్రూ అంటటి మహానాయకుడు ఎట్లా అనగలిగారో నాకు అర్థం కావడం లేదు. అగష్టు 12 నుంచి మూడు రోజులు జరిగిన సంఘటనలనూ, సత్యాగ్రహాన్ని శ్రీ నెహ్రూ కలగాపులగం చేశారని ఆయన అన్నమాటలను బట్టి తేలుతున్నది. మహాత్మగాంధీ ప్రబోధించిన పద్ధతులలో వినూత్న పదికులలో ప్రతిఘటన ఉద్యమాన్ని పరిషత్తు ప్రారంభించింది. లక్ష్యాలను సాధించేందుకు సమితీ, పరిషత్తూ అనుసరిస్తున్న పద్ధతులను తన పోలాదు తగని మాటలతో శ్రీ నెహ్రూ తెగనాడడం నాకు చాలా విచారం కలిగించింది. శ్రీ మొరార్జీ దేశాయ్ నాయకత్వంలోని కాంగ్రెసు నాయకులు అన్నమాటలనే, ఆ అభిప్రాయాలనే శ్రీ నెహ్రూకూడా ప్రకటించారు."

"సంయుక్త మహారాష్ట్ర సమితి-జనతా పరిషత్తుల సమాధ్యక్షను శ్రీ నెహ్రూ యత్నించారు. ద్విభాషా బొంబాయి రాష్ట్రంలో మీరు అధిక సంఖ్యాకులు అని చెప్ప మహారాష్ట్రీయులను బుజ్జగించి, ద్విభాషా బొంబాయిరాష్ట్రం ఏర్పాటును సమరించడానికి శ్రీ నెహ్రూ యత్నించారు. ఇందుకు అత్యంగౌరవంగల గుజరాతీలందరూ నిరసన తెలియజేశారు. పరిమితుపమితి ఐక్యతను విమర్శించేసందర్భంలో సాంత భావాలులేని తెలివిబుద్ధిగల హితులు గుజరాతీలు అని శ్రీ నెహ్రూ ఆరోపించారు."

"గుజరాత్ ప్రజల అభిప్రాయాలను, విధులనూ సరిగా అవగాహన చేసుకోకుండా శ్రీ నెహ్రూ ఇట్లా అనడం దురదృష్టం. బొంబాయి, సింధ్‌లు, బ్రిటిష్‌వారి పరిపాలన తరువాత సూరు సాంతరాష్ట్రం ఇస్తాం అని గుజరాత్ ప్రజలకు వాగ్దానం చేశారు. ఒక పరిధను మహారాష్ట్ర వారి చిరకాల వాంఛ తన్ని కాదనేప్పటికీ వారికి ఆవేశం కలిగి ఉద్యమరాసిపనులు చేశారు. అసలు సంగతి ఇది. దీనిని శ్రీ నెహ్రూ అవగాహన చేసుకోవాలని నా కోరిక. ..."

బ్రిటన్‌కు త్వరలో మీర్జా ప్రయాణం

కరాచీ, అక్టోబరు 29: క్వెట్టాలో కొద్దికాలం విశ్రాంతి తీసికొన్న అనంతరం పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జా బ్రిటన్‌కు బయలుదేరుతారని అధికార వర్గాలద్వారా తెలిసింది. అయితే శ్రీ మీర్జా భవిష్యత్కార్యక్రమాన్ని వీరు వివరించలేదు. ఆయన ప్రయాణం త్వరలోనే వుంటుందన్నారు.

మరో ఇద్దరు మంత్రులు

పాకిస్తాన్ మంత్రివర్గంలో సభ్యులుగా మంజూర్ ఖాదిర్, హబీబుర్ రహమాన్ నేడు పదవి స్వీకారంచేశారు. ఖాదిర్ ఇంతవరకూ లెహోరులో న్యాయవాదిగా ఉన్నారు. ఈయన విదేశాంగ శాఖ నిర్వహిస్తారు. రహమాన్ పాకిస్తాన్ సుప్రీంకోర్టులో న్యాయమూర్తి. ఈయనకు, విద్య, సమాచారశాఖలు ఇచ్చారు. వీరితో మంత్రులసంఖ్య పది అయింది.

పశ్చిమ పాకిస్తాన్‌లో విధించిన కంట్రోల్ ధరలను ప్రభుత్వం ఎత్తివేసింది. అయితే గోధుమ, గోధుమ పిండి, బియ్యం, మరికొన్ని నిత్యావసర వస్తువులకు ఆయా జిల్లాలలో ధరలు నిర్ణయించారు.

పాకిస్తాన్లో చండశాసనం

సూనె కల్తీ నేరానికి 10 నెలలు కఠినశిక్ష, రు. 5000 జుల్మానా

కలకత్తా, అక్టోబరు 29: అనుమానిత కల్తీ చేసినందుకు, ఢాకా సైనిక న్యాయస్థానం, ఒక నూనెవర్తకునికు 10 మాసాలు కఠినశిక్ష, రు. 5000 జుల్మానా విధించింది. జుల్మానా చెల్లించకపోతే మరి రెండు నెలలు కొరడా దెబ్బలతో కఠినశిక్ష అనుభవించాలని నిర్ణయించింది.

పిల్లల రేడియో కార్యక్రమాలు

శ్రీమతి ఇందిరాగాంధీ సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 29: పెరిగి పెద్దవాళ్ళు అయిన తరువాత జీవితంలో ఎదుర్కొనవలసి వచ్చే సమస్యలను పరిష్కరించుకొనడానికి పిల్లలకు తోడ్పడేవిధంగా పిల్లల రేడియో కార్యక్రమాలను రూపొందించాలని భారత శిశు సంక్షేమ మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ, ఈ రోజ చెప్పారు.

పిల్లల కార్యక్రమాల పరిశీలనకు ఆకాశవాణి అధికారులు ఏర్పాటు చేసిన మొదటిగోష్ఠిలో శ్రీమతి ఇందిరా గాంధీ ఇంకా ఇలా చెప్పారు:

"బాల బాలికల కార్యక్రమాలు ఏకోద్దేశమైనవి, విజ్ఞాన బోధకమైనవి చేయవలసిన పనిలేదు. మనసుకు ఉల్లాసం కలిగించి ఊహాశక్తి రేకెత్తించే కార్యక్రమాలన్నీ వినోదం కేనికి గేట. పిల్లలకు ఒక్కొక్కప్పుడు చాలా గంభీరమైన విషయాలు కూడా వినోదం చేకూర్చగలవు."

పిల్లల కార్యక్రమాలను ఆకర్షణీయమైన విధంగా ప్రసారం చేయమని, వెనుకపడిన ప్రాంతాలలో ఉన్న పిల్లలను విస్మరించవద్దని ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ శ్రీ జె. సి. మాథుర్ ఈ కార్యక్రమాల నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు.

ఆఫ్ఘనిస్తాన్‌కు సంచార వైద్యశాలల బహూకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 29: ఆఫ్ఘనిస్తాన్‌లోని భారత రాయబారి శ్రీ ఎస్. ఎస్. కూత్నర్ నిన్న కాబూలులో ఒక సంచార వైద్యశాలను, 100 అంబర్ చరఖాలను, చేతి పనులకు ఉపకరించే పరికరాలను ఆఫ్ఘనిస్తాన్ జాతీయ ఆర్థిక శాఖ మంత్రికి బహూకరించారని ఇక్కడికి అధికారవర్గాలకు చేరిన వార్తవల్ల తెలుస్తున్నది.

ఆఫ్ఘనిస్తాన్‌పట్ల భారతదేశానికి ఉన్న స్నేహ భావానికి, ప్రేమకు ఇవి చిహ్నాలని శ్రీ కూత్నర్ ఆ సందర్భంలో చెప్పారు. ఆఫ్ఘనిస్తాన్‌లోని గ్రామాల ప్రజలకు సంచార వైద్యశాలవల్ల వైద్య సహాయం లభించగలదని తద్వారా వారిపట్ల భారత దేశానికి ఉన్న ప్రేమ వ్యక్తం కాగలదని ఆశిస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు.

పచ్చిబేడల చలామణీ

హైదరాబాదు, అక్టోబరు 30. పచ్చిబేడలు (రెండు అణాల నాణ్యం) 1959 జనవరి ఒకటవ తేదీ నుండి చలామణీలోంచి తీసివేయాలని కేంద్రప్రభుత్వం నిశ్చయించింది. ఆ యినుము నాణీని మార్చుకొనేందుకు ప్రభుత్వం 1959 జూన్ 30 వరకు గడువు యిచ్చారని రిజర్వు బ్యాంకు, లేదా దానికి అనుబంధించిన బ్యాంకులు, ప్రభుత్వ ఖజానాలలో మార్చుకోవచ్చునీ అందు ... ప్రకటన జరిగింది.

'ప్రజలకు కావలసింది శాంతి: ఆయుధాలు కాదు'

ధైర్యంతో శాంతికోసం కృషిచెయ్యాలని ప్రపంచ రాజ్యాధిపులకు కొత్త పోప్ విజ్ఞప్తి

రాష్ట్రపతి అభినందన

సైప్రస్ సమస్య

తిరిగి సమీక్షింపవలెను గ్రీక్ ప్రభుత్వం నిర్ణయం

హిందీ ప్రవేశ పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, అక్టోబరు 30.

ప్రథమ శ్రేణి. 1 2 3 14 16 40 to 43 46 47 49 52 57 to 59 63 65 66 68 85 89 90 94 96 101 105 106 109 111 112 124 127 to 130 138 139 146 152 156 159 174 178 179 195 to 198 207 208 219 220 223 224 225 230 248 274 278 279 281 284 287 360 370 392 432 to 435 487 438 440 441 444 455 to 458

బి. ఏ. (ఆనర్స్) బి. ఎస్‌సి. (ఆనర్స్) ఎం. ఎస్‌సి.

పారిశ్రామిక వివాదాలు

కోర్టుకు వెళ్ళేముందు యజమానులు కార్మికులు తెల్సుకోవాలని సిఫార్సు

ఆంధ్ర పాఠశాలల్లో విద్యాబోధన 11 సంవత్సరాలకు తగ్గింపు

ఆసియాలో వ్యోమాస్త్ర స్థావరాలు

దీపావళి సందర్భంలో ప్రేలుడు

ఒంగోలు నేరంలో ఎముద్దాయికి 1 సం॥ శిక్ష

ఒంగోలు రోడ్ల మరమ్మతు

కలకత్తాలో వెండి రహస్య వ్యాపారం

392 మంది నిర్బంధం: రు. 110 వేలు సైకం జప్తు

13 వేల అడుగుల లోతు గనిలో 6 రోజులు

12 మంది సజీవంగా ఉన్న ఉదంతం

మంత్రివర్గం రాజీనామా యిస్తే ఆ కారణాలను సభకు చెప్పాలా?

అక్కర్లేదని మైసూరు ముఖ్యమంత్రి అభిప్రాయం

సమితి కార్యాలయ ఉన్నతోద్యోగాలు

గజాపహరణం!

టాన్సిల్‌పైంటు

కావలెను

ప్రకటన

నిర్దుష్టమైన వస్తువులకు
వీకన్సీ
జ్యూయలర్సు

ఆంధ్రసచిత్ర వారపత్రిక

బుధవారం 5-11-58 | 68 పేజీలు: 25 నయాపైసలు

ఈ సంచికలో!

రాజధాని కబుర్లు

[కొత్తశీర్షిక] "ప్రవీణ్"

★ ★ ★

నాగార్జున సాగర్‌వద్ద కళాఖండాలు

(సచిత్రవ్యాసం) పి. వి. ఆర్. శర్మ

★ ★ ★

19-11-58 సంచికనుంచి కొత్తసీరియల్

రాజూ - రైతూ

[బాపు బొమ్మల కథ]

దయచేసి ఈ ప్రకటనను కత్తిరించి, తరువాత గమనింపుకొరకు ఉంచుకొనండి.

మీ పట్టాలను గురించి బాగా శ్రద్ధ వహింపనివ్వండి

మీ పట్టాగురించి పత్రవ్యవహారం జరుపు సందర్భంలో లేదా మీ ప్రీమియములను చెల్లించునప్పుడు

మీ ప్రీమియములను తప్పనిసరిగా చెల్లించవలసిన చోటు

మీ ప్రీమియములను అధికారం పొందిన బ్యాంకుద్వారా చెల్లించునప్పుడు, ఈ క్రింది విషయాల్ని మరవకండి:

ఆలస్యమవుతుంది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా



పాటి ఓటమి



హైదరాబాదు అంబర్ పేట పాలిటెక్నిక్ భవనానికి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఈ నెల 30న శంకుస్థాపన చేసి, అక్కడ ఏర్పాటైన సభలో ఉపన్యసించారు.



★ పబ్లిక్ మీటింగులలో ★ పెళ్లిళ్లలో
★ నాటకములు, పండుగలలో పెట్టుకోండి



ఇండియా రేడియో హౌస్; మౌంట్ రోడ్డు, మద్రాసు.
రేడియో హౌస్, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం.

చిట్ టెండరు నోటీసు

క్రమ సంఖ్య	పని వివరం	ఉజ్జాయింపు సొమ్ము	పెట్టుబడి ధరావతు		ధారావతు
1.		3260	5.10	5-11-58	
2.		1500	5.10	5-11-58	

క్రీడారంగం

సింగిల్స్ ఫైనల్‌లో ఎఫ్. విన్సెంట్ గెలుపు

ఆంధ్రప్రదేశ్ పటేల్ బాడ్మింటన్

సికందరాబాదు, అక్టోబరు 30: ఆంధ్రప్రదేశ్ పటేల్ బాడ్మింటన్ టూర్నమెంటు పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో క్రిందటి శనివారం ఎఫ్. విన్సెంట్ 2-1 గేమ్సుతో విజయ కాంతగిర్‌ను ఓడించారు. స్కోరు 13-15, 15-8, 15-4.

విన్సెంట్ ఈ ఏడాది గెలుపొందిన మూడవ ఛాంపియన్‌షిప్ ఇది.-

ఇక్కడి జోగ స్టేడియన్ క్లబ్‌లో జరిగిన తదితర ఫైనల్స్ ఫలితాలు ఈ క్రింద సూచించిన విధంగా ఉన్నవి: బాలుర సింగిల్స్-అహమద్, రహమాన్‌ను ఓడించారు. స్కోరు-15-7, 15-7.

...15-9, 15-11.

మిక్స్‌డ్ డబుల్స్-కుమారి సరోజా గోపాలన్, బంకే అలీఖాన్, శ్రీమతి ధాలివాల్, రషీద్ ఫరూకీలను ఓడించారు. స్కోరు 17-16, 17-14.

కేంద్ర రవాణాశాఖమంత్రి, భారత బాడ్మింటన్ సంఘాధ్యక్షుడు అయిన...

ఆంధ్ర విశ్వవిద్యాలయ వాలీబాల్ జట్టు ఎన్నిక

పాఠశాలల క్రికెట్: ఆంధ్ర జట్టు ఎన్నిక

సర్వీసెస్, ఢిల్లీ జట్లు గెలుపు

కళా పోషణ భారం ప్రభుత్వం వహించాలి

శ్రీనివాస్, కస్తూరి చిత్రాల ప్రదర్శనంలో రాజమన్నార్ సూచన

మద్రాస్, అక్టోబరు 28: కళాపోషణ కరవు అవుతున్న ఈ రోజుల్లో కళాపోషణ భారమును ప్రభుత్వమే వహించవలసి వుంటుందని ప్రధాన న్యాయమూర్తి శ్రీ పాకాల రాజమన్నార్ అన్నారు.

శ్రీ రాజమన్నార్ నిన్న సాయంత్రం మ్యూజియం థియేటర్ హాలులో ఆంధ్ర యువ చిత్రకారులు శ్రీ శ్రీనివాసరెడ్డి, కస్తూరి భాస్కరరావుగార్ల చిత్రముల ప్రదర్శనమును ప్రారంభించారు.

...ఆధునిక దృక్పథం ప్రశంసనీయం. వీరిరువురూ తమ అంతరంగిక కల్లోలాన్ని, శక్తిని ప్రస్తుతం అనుసరిస్తున్న శాఖలో కేంద్రీకరిస్తే ప్రథమశ్రేణి చిత్రకారులు కాగలరు. శతాబ్దాల క్రితమే అజంతా, ఎల్లోరాలను రూపొందించిన చిత్రకారుల అభ్యుదయ పంథాలను చూడాలి. భారతీయ సాంప్రదాయాలకు అనుగుణమైన చిత్రకళ వుండి, పుష్కలమైన ఆధునిక సాంప్రదాయాలను అవలంబించుకోగల్గటం గొప్ప విషయం అని చెప్పారు.

శ్రీ రాజమన్నార్ చిత్రకారుల్ని ఆశీర్వదిస్తూ కళారంగంలో రాజకీయ ప్రాబల్యం లేదని...

రోవర్స్ కప్ ఫుట్‌బాల్

కందుకూరులో దసరా ఆటలు

జాగ్రత్తవహించండి
బేయర్స్ మీ గృహమును కాపాడుకోండి.

గొప్ప విడుదల
శుక్రవారము 31-10-58 తేదీ నుండి
అశోక్—(మద్రాసు)
రోజూ మ॥ 3-30; సా॥ 6-30; రా॥ 9-30.
ఆకర్షణీయమైన సెట్టింగులు, మధురమైన సంగీతము, ఉత్తేజకరమైన కాశ్మీర యుద్ధదృశ్యాలు గల అద్భుతమైన కథ.
రాజప్రతిజ్ఞ
తారాగణం: నిరూపరాయ్, త్రైలాక్, సుందర్.

4 వ వారం!



ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రదర్శింపబడుతుంది.
—పూర్ణా రిలీజ్
FLOODLIGHT



అశోకామిల్స్ లిమిటెడ్
అహమ్మదాబాద్-2



Printed and Published for Nageswara Rao Estates (private) Ltd. by S. Radha Krishna at The Andhra Patrika Press 6 7 Thambu Chetty St. Madras-1. Editor S. Sambhu Prasad.